నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ

26 ఆగస్టు 2025




## రోడ్డు విస్తరణలో ప్లాట్లు కోల్పోతున్న మాకు న్యాయం చేయండి

### ప్రజావాణిలో విన్నపించిన బాధితులు



**చేవెళ్ళ ఆగస్టు 25(నినాదం):** బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న తమకు పరిహారం ఇచ్చి న్యాయం చేయాలంటూ బాధితులు సోమవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. సర్వేనెంబర్ 89,90లలో 2016లో లక్ష్మీ నగర్ పేరిట వెంచర్ చేయగా తాము ప్లాట్లు కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. 2018లో బీజాపూర్ రహదారి విస్తరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారని పేర్కొన్నారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లు బైపాస్ రహదారి కోసం సేకరిస్తున్నప్పటికి పరిహారం మాత్రం అందలేదన్నారు. ఎనిమిదెళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నట్లు బాధితులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి న్యాయం చేయాలని బాధితులు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బాధితులు భూపాల్ రెడ్డి, బస్వరాజ్, సందీప్ కుమార్, వేణు, సుదర్శన్ రెడ్డి, శివకుమార్, రాజేందర్ రెడ్డి, గోవర్ధన్, సుదర్శన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, లక్ష్మణ్, ఫర్హాన్, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిటిజన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం):** కాలనీ అభివృద్ధికి ఐక్యతతో ఉండి పని చేస్తామని సిటీజెన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కేవీ ప్రసన్నకుమార్ తెలిపారు. సోమవారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి సిటిజన్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలను ఎన్నికలను నిర్వహించారు. కాలనీ సభ్యులు కొత్త కార్యవర్గ ఎన్నుకున్నారు. సిటిజన్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా కె. వి. ప్రసన్న కుమార్, ఉపాధ్యక్షుడిగా ఎ. బిక్షపతి రెడ్డి, జనరల్ సెక్రటరీగా శ్రీమతి బి. నీలా వేణి, జాయింట్ సెక్రటరీగా నోయెల్ జి. నోగ్యురో, ట్రెజరర్ గా విఘ్నేశ్వర్ (విక్కీ) ఎంపికయ్యారు. కాలనీ ఐక్యత మరియు అభివృద్ధి కోసం పనిచేస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఫుట్‌పాత్ అక్రమణలను ఉపేక్షించేది లేదు

### మేడ్చల్ డివిజన్ ట్రాఫిక్ డిసిపి వెంకట్ రెడ్డి



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం):** ఫుట్‌పాత్ ఆక్రమణలను ఉపేక్షించేది లేదని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని మేడ్చల్ డివిజన్ ట్రాఫిక్ డిసిపి వెంకట్ రెడ్డి తెలిపారు. సోమవారం అల్వాల్ సర్కిల్ అల్వాల్ డివిజన్ లోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద ఫుట్ పాత్ ఆక్రమణలపై ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు సంయుక్తంగా కొరడా ఝులిపించారు. ఫుట్‌పాత్, రోడ్లు ఆక్రమించి ఇష్టానుసారంగా అక్రమంగా వేసిన షెడ్లతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అల్వాల్ పట్టణంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద ఫుట్ పాత్ పై వెలిసిన డబ్బాలను, తాత్కాలిక నిర్మాణాలను తొలగించారు. జేసీబీ సహకారంతో రోడ్డు ఫుట్ పాత్ ఆక్రమణల, నిర్మాణాల కూల్చివేతలు జరిపారు. జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు మధ్య ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ట్రాఫిక్ సిఐ శంకరయ్య, ఎస్సై నవీన్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం):** ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ను మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేరెడ్ మెట్ డివిజన్‌లోని జె.జె.నగర్‌ల అధ్యక్షుడు శ్రీ సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న గణేశ్ ఉత్సవాల ప్రత్యేక ఆహ్వానాన్ని కేటీఆర్ కు అందించారు. గణేశ్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని కోరడమేకాక, పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తిగా ఉన్న విషయాన్ని తెలియజేసి, వారిని అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించే అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. ఈ ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించిన కేటీఆర్ , "గణేశ్ ఉత్సవం లాంటి శుభ కార్యానికి తప్పకుండా హాజరవుతాను" అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సత్యసాయి నామసంకీర్తన



**చేవెళ్ళ ఆగస్టు 25(నినాదం):** చేవెళ్లలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈనాడు దినపత్రిక రిపోర్టర్ ఆలంపల్లి రాజశేఖర్ రెడ్డి నివాసంలో సోమవారం సత్యసాయి నామసంకీర్తన నిర్వహించారు. గణపూజ అనంతరం భజనాలు, శ్లోకా లతో భక్తులు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని నామస్మరణలో తరిశారు. అనంతరం ప్రసాదం పంపిణీ చేశారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సద్భావన పెంపొందిస్తాయని కన్వీనర్ రామగౌడ్ తెలిపారు. కార్యక్రమానంతరం స్వామి చిత్రపటాన్ని రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అందజేశారు.

# విద్యా వ్యవస్థపై ప్రభుత్వం నిర్లక్ష్యం

**పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి**

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్**

**చేవెళ్ళ, ఆగస్టు 25(నినాదం):** విద్య వ్యవస్థపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురవ మహిపాల్ డిమాండ్ అన్నారు. సోమవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల నగర కార్యదర్శి హారిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ మాట్లాడుతూ...రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు తో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు ప్రైవేటు ప్రభుత్వ



కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ తో పెండింగ్లో పెట్టుకొని మరో ఎన్నికలకు సిద్ధమవుతున్నారని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ అధికారం వచ్చినాక విద్యార్థులు గుర్తురారని ఆరోపించారు. ప్రభుత్వము ఇకనైనా విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని మరియు రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు మరియు హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడదామని తెలిపి స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అని అదే విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు విద్యార్థి జీవితాలతో చెలగాటమాడితే బాగుండదని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని తెలిపారు విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ మీ రాజకీయ నాయకులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద , హరికృష్ణ,మణిదీప్ , ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

### లోన్ యాప్ పేరుతో సైబర్ మోసాలకు

# పాల్పడిన నేరస్తులు అరెస్టు

- సైబర్ క్రైమ్ జిల్లా పోలీసు ఆధ్వర్యంలో స్పెషల్ ఆపరేషన్
- సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలనగర్ కు చెందిన తొగట రాజు ధని ఫైనాన్షియల్ లోన్ యాప్ లో మోసపోయానని వనపర్తి టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, సతీష్, సైబర్ క్రైమ్ ఎస్సై రవిప్రకాష్, సిబ్బంది స్పెషల్ ఆపరేషన్ లో పోలీస్ బృందాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి లోతైన విచారణ చేపట్టారు. ఇందులో బాగంగా 17-12-2024న ఫేస్బుక్ యాప్లో "ధని ఫైనాన్షియల్ లోన్ యాప్" అనే ప్రకటనను గమనించి క్లిక్ చేయగా, మోసగాళ్లు ఫోన్ ద్వారా సంప్రదించారు. వారు తాము ధని ఫైనాన్స్ నుండి మాట్లాడుతున్నట్లు నమ్మబలికి రూ.3 లక్షల లోన్ మంజూరైనట్లు తప్పుడు పత్రాలు పంపారు. తరువాత ఇన్సూరెన్స్, జీఎస్టీ, మొదటి ఇఎంఐ పేర్లతో రూ.15,710 వసూలు చేసి లోన్ మంజూరు చేయకుండా మోసం చేశారు. ఫిర్యాదు మేరకు సిఆర్ నంబర్ 341/2024 యూఎస్ 318(4) బి ఎన్ ఎస్, 66(డి) ఐటి యాక్ట్-2000-2008 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో ఈ మోసంలో అనేక బ్యాంక్ ఖాతాలు, యూపీఐ లావాదేవీలు ఉపయోగించబడ్డాయని, దీనికి ఒక సుస్థిరమైన సైబర్ క్రైమ్ గ్యాంగ్ (ఎ1 నుండి ఎ-53 వరకు, ఇతరులు పాల్పడ్డారని తేలింది. ఈ గ్యాంగ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల ప్రజలను టార్గెట్ చేసి కోట్ల రూపాయలు మోసం చేసింది. తేదీ: 06-01-2025న ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వనపర్తి పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో దాడి చేసి మొత్తం 11 మంది నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి స్మార్ట్ మొబైల్ ఫోన్లు (ఐఎంఈఐ నంబర్లతో), యూపీఐ లావాదేవీలకు ఉపయోగించిన సిమ్ కార్డులు, సైబర్ క్రైమ్ ద్వారా సంపాదించిన డబ్బులతో కొనుగోలు చేసిన బైకులు, స్కూటీలు, తప్పుడు పత్రాల ఆధారాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వారిని జైలుకు పంపించారు. తదుపరి దర్యాప్తులో భాగంగా తేదీ:24-08-2025న వనపర్తి సిఐ నమ్మదగిన సమాచారం ఆధారంగా కింది నిందితులను అరెస్టు చేశారు. గోపాల్ పేట మండలం బుద్దారం పాటిగడ్డ తండాకు చెందిన పాత్లవత్ సంతోష్, వడిత్యవత్ శాంతమ్మ, మూసాపేట మండలం కనకాపూర్ తండాకు చెందిన వడిత్యవత్ అనూష ను అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితులు ప్రాథమిక విచారణలో తమ నేరాన్ని ఒప్పుకొని ఉత్తర భారతదేశానికి చెందిన అంకిత్, పంకజ్ వంటి సైబర్ మాస్టర్మైండ్స్ సహకారంతో ఈ మోసాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా పనుల జాతర శంకుస్థాపనలు

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఆగస్టు 25(నినాదం):** మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పనుల జాతర పనులకు శంకుస్థాపనలు సోమవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పనుల జాతరకార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా అడవిదేవులపల్లి మండలం బంగారుకుంట తండావద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపనచేయడం జరిగింది. అనంతరం అడవిదేవులపల్లి మొల్కచర్ల గ్రామంలో నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు.. అనంతరం దామరచర్ల మండలం బెట్టె తండావద్ద నూతన అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేసారు . మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామంలోనూతన అంగన్వాడీ బిల్డింగ్ మరియు సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు .వేములపల్లి మండలం సల్కునూరు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్ మరియు అంగన్వాడీ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు.. మాడుగుల పల్లి మండలం పాములపాడు గ్రామంలో నూతన అంగన్వాడీ మరియు గ్రామ పంచాయతీ బిల్డింగ్స్ శంకుస్థాపన చేయడం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అతి తక్కువ సమయంలోనే ప్రజలకు సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలా అనేక సంక్షేమాలు పేద



ప్రజలకు అందించి ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు అందుకుంటుంది అని అన్నారు. అలాగే మారు మూల గ్రామాలలో పేద పిల్లలకు పౌష్టిక ఆహారం అందించే లక్ష్యంగా నూతన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు.. పిల్లలకు మొదటి అక్షరాలు నేర్పించే పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు కావున ప్రతీ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ముఖ చిత్రం గుర్తింపు ద్వారా సామాజిక పింఛన్లు

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 25 (నినాదం):** వనపర్తి జిల్లాలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఇచ్చే సామాజిక పింఛన్లు ఇక నుండి ముఖ చిత్రం గుర్తింపు ద్వారా ఇవ్వనున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తన ఛాంబర్ లో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారుల ద్వారా పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందికి ముఖ చిత్ర గుర్తింపుకు 74 సెల్ ఫోన్లను కలెక్టర్ తన చేతుల మీదుగా అందజేశారు. వనపర్తి జిల్లాలో వృద్ధాప్య, ఒంటరి మహిళలకు, చేనేత తదితర సామాజిక పింఛన్లు మొత్తం 71 వేల పైచిలుకు మంది లబ్ధిదారులు పింఛన్లు తీసుకుంటుండగా దాదాపు సగం మందికి ప్రతి నెల నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండగా మిగిలిన దాదాపు 32 వేల మంది పింఛనుదారులకు165 గ్రామ పంచాయతీల్లో పోస్టాఫీసులలో పింఛను ఇస్తున్నారు. ఈ 165 గ్రామ పంచాయతీల్లో కొంత మంది పింఛనుదారులకు ఆధార్ కార్డు ప్రకారం వెలి ముద్రల గుర్తింపు జరగక ఇబ్బందులు పడుతున్నారు. ఇక నుండి సెల్ ఫోన్ లో ప్రత్యేక యాప్ డౌన్లోడ్ చేసుకొని ముఖ చిత్ర గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేయనున్నారు. ఇక నుండి వెలి ముద్రల గుర్తింపు ఇబ్బంది లేకుండా ముఖ చిత్రం గుర్తింపు ద్వారా



పోస్టాఫీసుల్లో పింఛన్లు ఇవ్వనున్నారు. దీనికోసం సోమవారం పోస్టాఫీస్ అధికారికి 74 ముఖ చిత్ర గుర్తింపు చేసే సెల్ ఫోన్లను కలెక్టర్ అందజేశారు. గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయం నుండి ప్రభాకర్, పోస్టాఫీస్ సిబ్బంది ఉన్నారు

## సత్యాగ్రహ దీక్షకు బయలుదేరిన బీసీ నాయకులు

**కోదాడ,ఆగస్టు 25(నినాదం):** హైదరాబాదులోనే ఇందిరా పార్కులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బీసీ యువనేత డాక్టర్ ర్యాగ అరుణ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించే సత్యాగ్రహ దీక్షకు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు సత్యాగ్రహ దీక్షకు సోమవారం వెళ్లారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై బీసీ ఈ బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిధుల కొరకు ఎస్సీ ఎస్టీల మాదిరిగా బీసీలకు కూడా కేంద్రంలో సబ్ ప్లాన్ కేటాయించాలని బీసీలకు అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు వేట శివాజీ బత్తుల కిరణ్



గంటపంగు బుచ్చయ్య సతీష్ నవీన్ పరశురాం నాగరాజు మహేష్ తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

## ట్రస్మా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కొడంగల్, ఆగస్టు,25 (నినాదం):** కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల నూతన కమిటీ (ట్రస్మా)ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్మా కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు గా మసూద్ అలీ, ఉపాధ్యక్షుడు గా రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా రాఘవేందర్ యాదవ్, సహాయకార్యదర్శి గా సుధాకర్, కోషాధికారి గా మైపాల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు గా వీరేందర్, ఎక్సిక్యూటివ్ మెంబర్ గా డేవిడ్, లను జిల్లా కమిటీ లో ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కమిటీ ఎక్సిక్యూటివ్ మెంబర్లు బసవరాజు, డివి నరేష్ రాజ్, జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, అడ్వైజర్ వేణుగోపాల్, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం

## తాసిల్దార్‌కు రేషన్ డీలర్ల వినతిపత్రం



**చింతపల్లి, ఆగస్టు 25( నినాదం):** రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎన్. వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ రమాకాంత్ శర్మకు వినతిపత్రం అందజేశారు. గత ఐదు మాసాలుగా తమకు కమిషన్ రావడం లేదని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి యాదగిరి, కొక్కొండ నారాయణ, ఈశ్వరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని ఇద్దరు మృతి

### చేవెళ్ల బస్టాండ్ సమీపంలో ఘటన



**చేవెళ్ళ ఆగస్టు 25(నినాదం):** లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న తండ్రి కూతురు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా,కోట్ పల్లి మండలం, బీరెల్లి గ్రామానికి చెందిన తాంద్ర రవీందర్ తండ్రి అంతయ్య, వయసు: 32 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగించేవాడు, సోమవారం రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, తోల్కట్ట గ్రామ పరిధిలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న తన కూతురు తాంద్ర కృప తండ్రి తాంద్ర రవీందర్, వయసు: 13 సంవత్సరాలు, ఏడవ తరగతి ఆచదువుతుంది, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతున్న తన కూతురిని ఇంటికి తీసుకువస్తుండగా దాదాపు 5 గంటల సమయంలో చేవెళ్ల పట్టణంలోని రాజేందర్ రెడ్డి విగ్రహం సమీపంలో హైదరాబాద్ వైపు నుండి వికారాబాద్ వైపు వెళ్తున్న సిమెంటు ట్యాంకర్,బైక్ ను వెనకనుండి డికోట్టగా తండ్రి కూతుర్లు అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు ఘటన చేయడానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

